
# అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
బుధవారం 18 ఫిబ్రవరి 2026 పేజీలు : 04


# వైభవంగా హెంజేరు సిద్దేశ్వరస్వామి అగ్నిగుండం

- దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



అగ్నిగుండం కార్యక్రమం దృశ్యం



మజ్జిగలను పంపిణీ చేస్తున్న తహసిల్దార్ దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతిహెంజేరు సిద్దేశ్వర స్వామిబ్రహ్మోత్సవాలలో బాగంగా మంగళవారం అగ్నిగుండంకార్యక్రమం వైభవంగా జరిగింది. బారి స్థాయిలో భక్తులుతెల్లవారుజామునుండే స్వామివారి దర్శనం కోసంబారులుతీరారు. దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ లు విచ్చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర మరియు కర్ణాటక తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ మొక్కుబడిగా ధూపం అగ్నిగుండంలో వేసి మొక్కుబడి తీర్చుకున్నారు. అదేవిధంగా రైతులు చింత మరియు తాము పండిన పంటలను అగ్నిగుండంలో వేసి వచ్చే సీజన్లో తాము సాగుచేసిన పంటలకు ఎలాంటి రోగాలు రాకుండా మంచి దిగుబడి రావాలని కోరుతూ పండించిన పంటల ధాన్యాలను వేయడం పురాతన కాలం నుండి వచ్చిన ఆనవాయితీ. అగ్నిగుండం కార్యక్రమంలో భారత అందుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక రాష్ట్ర కుంచిటిగ, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రంగస్వామి ,టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జయకుమార్, మండల క్లస్టర్ కన్వీనర్ లు నవీన్ కుమార్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొని అగ్నిగుండంలో ధూపం వేసి మొక్కుబడి తీర్చుకున్నారు. స్థానిక టిడిపి నాయకులు కుమార్ స్వామి, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, తిప్పజ్జ, మాజీ ఎంపిటిసి శివకుమార్, ఎంపిటిసి ఓంకార్ స్వామి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజు, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు, జనసేన నాయకుడు శివకుమార్ తదితరులు విచ్చేసిన ముఖ్య అతిథులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. విధంగా గ్రామపంచాయతీ పరిధిలోని వసతులను స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి ఈరన్న టు ఏర్పాట్లు చేశారు. హలుకూరు గ్రామవాసి బెంగళూరులో స్థిరపడిన శ్రీధర్ కుటుంబ సభ్యులచే ఏర్పాటుచేసిన భక్తులకు త్రాగునీరు పానకం మజ్జిగలను పంపిణీ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, వైకాపా కన్వీనర్ త్రిలోక్నాథ్ మరియు శ్రీధర్ మరియు మిత్ర బృందం సుబ్బారావు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్ తదితరులు భక్తులకు త్రాగునీరు పానకం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ సిద్ధేశ్వర స్వామి అన్నదాసోహ కేంద్రం నందు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు అశ్వత్ నారాయణ, కమిటీ సభ్యులుకెంకెర తిప్పేస్వామి హైకోర్టు న్యాయవాది అరవింద్ రెడ్డి, రామలింగారెడ్డి మరియు కమిటీ సభ్యులచే ఏర్పాటు చేయడంతో వేలాది మంది భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు. అదేవిధంగా చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మధ్య గల వితరణ కార్యక్రమాన్ని స్థానిక తహసిల్దార్ లక్ష్మీనరసింహం, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ లు ప్రారంభించారు. విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా శాంతి భద్రతల విషయంగా మడకశిర సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై వలిభాష, నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని ఎస్సైలు, ఏఎస్ఐ లు రామాంజనేయులు,రమణ మరియు పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సౌకర్యాలను మడకశిర డిపో మేనేజర్ రంగ భాష్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు ఎలాంటి సిబ్బంది లేకుండా అగ్నిగుండం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లేడు బండ రిజర్వాయర్ ప్రాజెక్టు పురోగతిపై మంత్రి ఆరా

- మంత్రి రామానాయుడుతో చర్చ జరిపిన మంత్రి సత్యకుమార్ యాదవ్




మంత్రి రామానాయుడుతో చర్చిస్తున్న మంత్రిసత్యకుమార్ యాదవ్

**ధర్మవరం,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్టు పురోగతిపై అసెంబ్లీ లాబీలో మంగళవారం జలవనరుల శాఖ మంత్రి రామానాయుడుతో చర్చించినట్టు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. హంద్రీనవా సుజల స్రవంతి ప్రాజెక్టు పరిధిలో చేపట్టిన జిల్లేడుబండ రిజర్వాయర్ ద్వారా దాదాపు 23వేల ఎకరాలకు సాగు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు మొత్తం 2.41 టీఎంసీల నీటి నిల్వసామర్థం కల్పించే అంశంపై సమ గ్రంగా చర్చించినట్టు మంత్రిసత్యకుమార్ యాదవ్ తెలిపారు.ఇప్పటికే దాదాపు రూ.200కోట్లు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ మంజూరైన నేపథ్యంలో మిగిలిన నిధులు విడుదలచేసి ప్రాజెక్టు వేగవంతంచేయాలనే అంశం వారి మధ్య ప్రధానంగా ప్రసా వనకు వచ్చిందన్నారు. విడుదలయ్యే నిదులను సమర్ధవంతంగా వినియోగించి ఎం తమంది లబ్దిదారులకు ప్రయోజనం కలుగుతుందో ప్రాంతీయ అభివృద్ధికి ఎలా దోహదపడుతుందో మంత్రి సత్య కుమార్యాదవ్ రామానాయుడుకు వివరించారు,గత ప్రభుత్వకాలంలో వ్యక్తిగత ప్రయోజనాల కారణంగా జరిగిన లోపాలను "కూడా చర్చలో ప్రస్తావిస్తూ, ప్రాజెక్టు పూర్తి అయితే దాదాపు 1.50లక్ష మందికి సాగునీటి లాభం, 5లక్షల మందికి తాగునీటి ప్రయోజనం కలుగుతుందని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

# మడకశిర అభివృద్ధి, సమస్యలపై
# సీఎంతో ఎం.ఎస్.రాజు ప్రత్యేక భేటీ

- ఉండవల్లిలోని సీఎం నివాసంలో 30నిమిషాలు నియోజకవర్గం పరిస్థితులపై సీఎంతో చర్చలు
- మడకశిర బైపాస్ కెనాల్, రింగురోడ్డు, రాళ్లపల్లి,రత్నగిరి రిజర్వాయర్లు తదితర అంశాలపై వినతులు
- నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై నివేదిక, వినతులు సీఎంకు అందజేత
- మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తామని సీఎం హామీ



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు భేటీ

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త.**

ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు సత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఉండవల్లిలోని నివాసంలో ఈరోజు ఉదయం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దాదాపు 30 నిమిషాల పాటు ముఖ్యమంత్రితో ఎం.ఎస్.రాజు భేటీ అయ్యారు.. మడకశిర నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ లో ఉన్న పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులు తదితర అంశాలన్నింటినీ ఎం.ఎస్.రాజు సీఎంకు కూలంకషంగా వివరించారు. మడకశిర బైపాస్ కెనాల్.మరియు రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్ల విషయం కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నా రవేసవిలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నమన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ కాలనీలపై ఉన్న హైటెన్షన్ వైర్ల తొలగింపు చర్యలు చేపడతామన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా అవసరం ఉన్న 20 సబ్ స్టేషన్ల ఏర్పాటు చేస్తామని అన్నారు .పుట్టపర్తి నుండి హిరియూరు జాతీయ రహదారిని ఏర్పాటు చేస్తామన్నారు . నియోజకవర్గంలో రోడ్లు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మడకశిరకు రింగురోడ్డు నిర్మాణం చేపడుతు న్నామన్నారు.నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన నివేదిక వినతిపత్రాలన్నింటినీ ఎం.ఎస్.రాజు ముఖ్యమంత్రికి వివరించమని తెలిపారు. వీటినన్నింటినీ పరిశీలించి, సమస్యలు అన్నీ విన్న ముఖ్యమంత్రి ప్రతి సమస్యపై సానుకూలంగా స్పందించారని అన్నారు. మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని, పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సానుకూల స్పందనపై ఎం.ఎస్.రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధిలో బినామీల సునామీ..!

- ❖ ఉపాధి పథకం..అవినీతి పథం..!
- ❖ కళ్లప్పగించి చూస్తున్న అధికార గణం
- ❖ తూతూ మంత్రంగా మారిన సామాజిక తనిఖీలు
- ❖ యాడికిలో ప్రారంభమైన 18వ విడత సామాజిక తనిఖీలు



ఉపాధి పనులను పరిశీలిస్తున్న అధికారులు



ఉండీ ఉపయోగంలేని సామాజిక తనిఖీల సమీక్షలు



ప్రభుత్వ సొమ్ముకు జవాబుదారీ లేని కార్యాలయం

**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

వ్యవసాయ కూలీలకు ఉన్నచోటనే ఉపాధి కల్పించి, వలసలను నివారించాలనే ఉద్దేశంతో పురుడు పోసుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు రోజు రోజుకు నిరాశాజనకంగా మారుతోంది. పారదర్శకత, జవాబుదారీతనం లోపించడంతో బినామీల నమోదు సునామీని తలపిస్తోంది. ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అనే తేడా లేకుండా వేతన దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. స్థానిక రాజకీయానికి జడిసిన అధికార గణం కళ్లప్పగించి చూడటం తప్ప కనీసం నిలువరించే ప్రయత్నం కూడా చేయలేని దుస్థితి నెలకొంది. అవినీతి పేట్రేగి పోతున్న ఉపాధి పనుల్లో పారదర్శకతను పరిశీలించడానికి ఎప్పటికప్పుడు చేపట్టే సామాజిక తనిఖీలు కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేని స్థితికి దిగజారుతున్నాయి. కష్టమొకరిది.. కాసులొకరివి అన్నట్లు కష్టజీవుల సొమ్ము కొందరు క్షేత్రసహాయకులు, నేతల అనుయాయుల ఖాతాల్లో చేరిపోతోంది. నేతల సిఫార్సులతో విధుల్లో చేరిన కింది స్థాయి సిబ్బంది నేతలను ప్రసన్నం చేసుకోవడానికి వారు సూచించిన బినామీలకు హాజరు వేసి వారి బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమచేస్తున్నారు. ఉపాధి పనులు ఎక్కడ జరుగుతున్నాయో కూడా తెలియని వారిని కూలీలుగా నమోదు చేసి నీకింత..మాకింత అంటూ కొందరు సిబ్బంది సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి అక్రమాలను అధికారులు పట్టించుకోక పోవడంతో మరింత రెచ్చిపోయి పెద్ద ఎత్తున నిధులు స్వాహా చేస్తున్నారు.

**ఉపాధి పథకం..అవినీతి పథం..!**

యాడికి మండలంలో 9,327 జాబ్ కార్డులుండగా అందులో 7,250 కార్డులున్న కుటుంబాలు మాత్రమే చురుగ్గా పనిచేస్తున్నాయి. వీటికి సంబంధించి 12,832 మంది కూలీలకు ఈ పథకం ఉపాధి చూపుతోందని గణాంకాలు చెబుతున్నా వీరిలో బినామీల తాకిడే ఎక్కువగా ఉందని తెలుస్తోంది. పేదలు కష్టపడి పనిచేస్తే పనులకు వెళ్లని గ్రామస్థాయి నేతల అనుచరుల కుటుంబ సభ్యుల ఖాతాల్లో సొమ్ములు పడుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు మండల స్థాయి అధికారులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది, కొందరు కార్యాలయ సిబ్బంది సహకారం కూడా మెండుగా ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.వీరంతా ఆరగించే క్రమంలో నాయకుల ప్రసన్నం కోసం దోచిపెడుతున్నారు. సామాజిక తనిఖీలున్నా పట్టించుకునే దిక్కులేకుండా పోతోంది. యాడికి మండలంలో ఇటీవల ఓ క్షేత్రసహాయకుని నియామకం సర్వత్రా ఎంత చర్చనీయాంశంగా మారిందో..అతను స్వతహాగా విధుల నుంచి తప్పుకోవడం కూడా అంతే చర్చనీయాంశంగా మారింది. దీని వెనుక వందలాది మందికి పైగా బినామీలను చేర్చినా ఇంకా చేర్చాలని స్థానిక నాయకులు పట్టు పట్టడమే కారణమని తెలుస్తోంది. తానే భయాందోళనకు గురై విధుల నుంచి తప్పుకున్నట్లు ఆ క్షేత్రసహాయకుడు చెప్పుకోవడం విశేషం. మండల పరిధిలోని ఓ మాజీ ప్రజా ప్రతినిధికి చెందిన గ్రామంలో అసలైన ఉపాధి కూలీల కంటే బినామీల సంఖ్యే ఎక్కువగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇవిగో తార్కాణాలు..!**

- ఉపాధి పనులకు వెళ్లకపోయినా యాడికిలో ఓ రంగుల అద్దకం ఫ్యాక్టరీ ఉన్న వ్యక్తి కుటుంబానికి రూ.12,500 లు లబ్ధిచేకూర్చారు.
- మండలంలోని ఓ కేబుల్ ఆపరేటర్ కుటుంబానికి పనులకు వెళ్లకపోయినా 63 రోజులు వారు పనులకు వెళ్లినట్లు చూపించి రూ.18 వేలు లబ్ధిచేకూర్చారు.
- పనుల ప్రదేశమే తెలియని ఓ మెకానిక్ కుటుంబానికి 72 రోజుల పనిదినాలు కల్పించి రూ.21 వేలు లబ్ధి చేకూర్చారు.
- ఓ స్టోర్ డీలర్ భార్య పనులకు వెళ్లకపోయినా 95 రోజుల పనిదినాలకు రూ.26 వేలు, 28 రోజుల పనిదినాలకు రూ.7,600 లు లబ్ధి చేకూర్చారు.
- ఓ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహకురాలు పేరుతో కూడా ఉపాధి సొమ్మును సిబ్బంది స్వాహా చేస్తున్నారు.
- ఓ పెట్రోల్ బంకు వద్ద ఓ హోటల్ నిర్వహకుని ఇద్దరు కుటుంబసభ్యుల పేరుతో రూ.11,400లు సిబ్బంది స్వాహా చేసినట్లు సమాచారం.
- యాడికిలోని ఓ వీధిలో బినామీ కూలీలకు అందిన సొమ్ములో తన వాటాను ఇవ్వలేదని ఓ దళారి ఆ బినామీ కూలీ కుటుంబంతో వాగ్వాదానికి దిగడం, అది కాస్తా రచ్చకెక్కడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.
- పనులకు వెళ్లని కూలీల వద్దకు వెళ్లి, వారిపై ఒత్తిడి తెచ్చి, ఆశచూపి బినామీలుగా చేర్చి కొందరు సిబ్బంది తమ పబ్బం గడుపుకుంటున్నట్లు చర్చ నడుస్తోంది.
- పల్లెల్లో జరుగుతున్న సామాజిక తనిఖీల్లో ఇదే విషయాలు ప్రస్తావించినా పట్టించుకునే నాథుడే లేకపోవడం గమనార్హం. వాస్తవంగా కూలీ పనుల్లో నిమగ్నమైన వారిలో 70 శాతం మాత్రమే ఉండగా మిగిలిన వారంతా బినామీలేననేది బహిరంగ రహస్యం. ఈ సొమ్మంతా నేతల అడుగులకు మడుగులొత్తే వారి జేబుల్లోకి చేరుతోంది. ఇంత యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడితే ఎలా అని ఎవరైనా అడిగితే ఆ ప్రభుత్వంలో దోచుకోలేదా..మేము దోచుకుంటేనే కనిపిస్తోందా అంటూ ఎదురు ప్రశ్నిస్తుండటం గమనార్హం.

ఈ అక్రమాలపై అధికారులనడిగితే ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామంటున్నారు తప్ప అడుగులు ముందుకు పడటం లేదు. ఈ పథకం పేరు మారినా అవినీతి తీరు మారకపోవడం విశేషం.

# క్రమశిక్షణ తప్పుతున్న గురువులు..!

- మద్యం సేవించి విధులకు ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు
- చర్యలు తీసుకుంటున్నా మారని తీరు - ఇది జిల్లాలోని కొందరి గురువుల తీరు




**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

సమాజంలో గురువులు (ఉపాధ్యాయులు) కు చాలా గౌరవం ఉంది. అలాంటి గురువులలో కొందరు క్రమశిక్షణ తప్పుతున్నారు. మద్యం సేవించి పాఠశా లలకు హాజరు కావడం, విద్యార్థినీలతో అసభ్యంగా, దురుసు గా ప్రవర్తించడం, ముందస్తు సమాచారం లేకుండా రోజుల తరబడి విధులకు గైర హాజరు అవుతుండడం గమనార్హం. అలాంటి గురువులపై జిల్లా విద్యాశాఖ అధికారులు క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటున్నప్పటికీ అలాంటి గురువులలో ఎలాంటి మార్పు రాకపోవడం విశేషం. జిల్లాలో విడపనకల్లు మండలం విపిసి తండా ప్రైమరీ స్కూల్లో పనిచేస్తున్న ఎస్జీటీ టీచర్ టి.లక్ష్మీనారాయణ గత కొన్ని రోజు లుగా మద్యం సేవిస్తూ పాఠశాలలకు హాజరవుతున్నారని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ తనకు ఇష్టం వచ్చినప్పుడు పాఠశాలకు వచ్చి తిరిగి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మధ్యలోనే వెళ్లిపోతున్నారని, అందులో భాగంగా గత నెల 19వ తేదీ కూడా మద్యం సేవించి పాఠశాలకు వచ్చారని, తిరిగి మధ్యాహ్నము చొప్ప పెట్టకుండా వెళ్ళిపోయారని ,అలాగే గత నెల 28వ తేదీ నుండి ఈనెల 16వ తేదీ వరకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పాఠశాలకు హాజరు కావడం లేదని సాక్షాత్తు ఆ స్కూల్ హెచ్ఎం ఎంఈఓ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఎంఈఓ కూడా ఆ టీచర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి లెటర్ రాయడం జరిగింది. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి ఆ టీచర్ పై చార్జెస్ ఫ్రేమ్ చేస్తూ ఈనెల 11వ తేదీ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే కూడేరు మండలం కొర్రకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ ఎన్. మల్లికార్జున కూడా తాజాగా మద్యం సేవించి పాఠశాలకు వచ్చి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడంతో జిల్లా విద్యాశాఖ అధికారి అతన్ని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా పుట్లూరు మండలం దోసలేడు ప్రైమరీ స్కూల్ టీచర్ పి. రాజా రమేష్ గత ఏడాది అక్టోబర్ 25వ తేదీ నుండి నేటి వరకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పాఠశాలలకు గైర్హాజరవుతూనే ఉన్నారు. దీనిపైన అనంతపురం డిప్యూటీ డిఈఓ విచారణ చేసి నివేదికను డీఈఓకు అందజేశారు. ఆ నివేదిక ఆధారంగా ఆ టీచర్ కు గత నెల 24న ఫైనల్ షోకాజ్ నోటీస్ ఇచ్చారు. అయినా ఇంతవరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి సమాచారం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో పది రోజుల్లో సంజాయిషి ఇచ్చి, కార్యాలయంలో రిపోర్టు చేసుకోకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. అలాగే విడపనకల్లు మండలం హవలిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ బద్రీనాథ్ 2024 జూలై 17 నుండి ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అప్పటినుండి నేటి వరకు పాఠశాలకు హాజరు కావడంలేదు. దీనిపైన డిప్యూటీ డిఈఓ విచారణ చేసి ఇచ్చిన నివేదిక ఆధారంగా అతనికి డిఇఓ ఫైనల్ షోకాజ్ నోటీస్ జారీ చేశారు. అయినా కూడా ఆయన అందుబాటులోకి రాలేదు. ఈ నేపథ్యంలో ఆయన పది రోజుల లోపు సంజాయిసి ఇచ్చి, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రిపోర్ట్ చేసుకోకపోతే శాఖ పరమైన చర్యలు లో భాగంగా ఉద్యోగం నుండి తొలగిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఈ నెల మిగతా 3లో...

# మెడికల్ విద్యార్థి మోహన్ మృతి

- స్విమ్మింగ్ పూల్‌లో గాయమై చనిపోయారని ఫిర్యాదు
- మృతి వెనుక అనుమానాలున్నాయా..

**అనంతపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ చదివే మోహన్ అనే విద్యార్థి మంగళవారం సాయంత్రం చనిపోయాడు. మోహన్ మృతికి సంబంధించి కారణాలు తెలియరావడం లేదు. అనంతపురం మెడికల్ కళాశాలలో చదివే 8 మంది విద్యార్థులు స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ చేయడానికి గార్లదిన్నె ప్రాంతానికి వెళ్ళినట్లు తెలుస్తోంది. స్విమ్మింగ్ పూల్‌లో మోహన్‌కు తలకు బలమైన గాయం తగలడంతో స్విమ్మింగ్ పూల్ వద్దే అపస్మారక స్థితిలోకి వెళ్ళినట్లు తెలుస్తోంది. ఆ తరువాత తీవ్ర గాయాలతో ఉన్న మోహన్‌ను అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలోకి వచ్చే సమయానికే మోహన్ మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు చెబుతున్నట్లు సమాచారం. మోహన్ మృతితోవైద్య కళాశాలలోని విద్యార్థుల్లో విషాదం నెలకొంది. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన మోహన్ మృతితో మార్కాపురంలోని బంధువుల్లో విషాదం నెలకొంది. ఈ సంఘటన జరిగిన వెంటనే మార్కాపురంలో మోహన్ తల్లిదండ్రులు అనంతపురం బయలుదేరారు. ఇదిలా వుండగా మోహన్ మృతికి సంబంధించి అనుమానాలున్నాయని, రెండు రోజుల క్రితం మోహన్‌ను ఇంటికి తీసుకెళ్ళాలని కబురు పెట్టినట్లు మార్కాపురంలోని మోహన్ బంధువులు చెబుతున్నట్లు తెలియవచ్చింది. ఈ సంఘటనపై గార్లదిన్నె పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అంగరంగవైభవంగా బుగ్గరామలింగేశ్వరస్వామి రథోత్సవం

- రథోత్సవంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను అలంకరించిన దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం స్వామివారి రథోత్సవం అంగరంగవైభంగా జరిగింది. ముందుగా బుగ్గరామలింగేశ్వరస్వామి, రాజరాజేశ్వరిదేవి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి రథంపై వుంచారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు టెంకాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. మొదట గాంధీకట్ట నుండి ప్రారంభమై మెయిన్‌బజార్, అభయాంజనేయస్వామి విగ్రహం సర్కిల్ మీదుగా భాజాబజంత్రీలు, మేళతాళాల నడుమ సాగిన రథోత్సవం తిరిగి గాంధీకట్ట వద్దకు చేరుకుంది. రోడ్డు వెంబడి భక్తులు స్వామివారిని దర్శించుకుంటూ పూజలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు రథం లాగేందుకు ముందుకు వచ్చారు. రథోత్సవానికి హాజరైన భక్తులు రథంపై పూలు చల్లుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. శివనామస్మరణతో వీధులు మారుమ్రోగాయి.

రథోత్సవంలో కేరళ, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర కళాకారులతో పాటు గుంటూరుకు చెందిన కళాకారుల ప్రదర్శనలు అందరిని విశేషంగా అలంకరించాయి. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ సిఐ ఆరోహణరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాలు ప్రజలతో సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మ, మహేష్‌శర్మ, రవిశర్మ, సహదేవశర్మ, తేజస్వామి, వెంకటేష్‌స్వామి, ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్, పెద్దఎత్తున భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 17-02-2026 PM 10:10 Page 1



# మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కన్వీనర్ వన్నా రెడ్డి

కనేకల్లు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న కన్వీనర్ వన్నారెడ్డి

మహిళల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ధ్యేయము అని వారికోసం ఎన్నో సబ్సిడీ పథకాల ను ప్రవేశపెట్టి అందించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వన్నారెడ్డి అన్నారు. కణేకల్ మండలం, యర్రగుంట గ్రామం సచివాలయం నందు కణేకల్ తెలుగుదేశం పార్టీ మండలంఅధ్యక్షులు వన్నారెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన డ్వాక్రా మహిళ సంఘాల సభ్యులకు, ప్రభుత్వం సబ్సిడీ పోను 6800 రూపాయలకు కుట్టుమిషన్ లు మంగళవారం పంపిణీ చేశారు. యర్రగుంట గ్రామంలో 105 మంది మహిళలకు కుట్టు మిషన్‌లు అందించారు, ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి పై ప్రభుత్వం ప్రోత్సాహిస్తుంది, ప్రతిఒక్కరు మహిళలు తమ స్వంత వ్యాపారాలతో ఎదగాలని సంఘ సభ్యులకు తెలియజేశారు, కార్యక్రమంలో సిసి .చంద్రశేఖర్ యూనిట్ ఇంచార్జ్ రమేష్‌రెడ్డి వివోలీడర్లు, సులోచన, సౌమ్య, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతో నులిపురుగుల నివారణ



విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగిస్తున్న వైద్యులు

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తల్లిదండ్రులు తమ చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించే మెలకువలను నేర్పాల్సిన అవసరం ఎంతైన ఉందని వైద్యాధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు. మంగళవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఓబుళాపురం గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయన వైద్యాధికారిణి నాజనీన్, సిబ్బంది, ఉపాధ్యాయ బృందం తో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం ను పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 23 పాఠశాలలు, 18 అంగనవాడి కేంద్రాలలో 7922 మంది విద్యార్థులకుగాను 7722 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకుని ఒక సంవత్సరం నుండి 19సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందని వైద్యాధికారి సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఇంటిలో తల్లిదండ్రులు, పాఠశాలలో ఉపాధ్యాయులు చొరవ తీసుకొని బాధ్యతగా విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునేల విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థుల్లో చైతన్యం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి మల్లిక, ఆరోగ్య కార్యకర్త శ్రావణి, ఆశా వర్కర్లు పద్మావతి యశోద పాల్గొన్నారు.

# ఆర్డీటీ సంస్థ ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్‌ను తక్షణమే పునరుద్ధరించాలి

కంబదూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఎస్సీ,ఎస్టీ జేఏసీ గిరిజన సంఘాల మండల అధ్యక్షుడు గోపాల్

ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఎఫ్‌సీ ఆర్ఏ రెన్యువల్‌ను తక్షణమే పునరుద్ధరించాలని కంబదూరు మండలం ఎస్సీ, ఎస్టీ జేఏసీ గిరిజన సంఘాల మండల అధ్యక్షుడు కురాకులపల్లి గోపాల్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన మంగళవారం ఒకప్రకటన విడుదల చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా అనంతపురం జిల్లాలో చాలా ఏళ్లనుంచి విద్య,ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత రంగాల్లో ఆర్డీటీ విశేష సేవలు అందించిందన్నారు.ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ ఆలస్యంవల్ల కంబదూరు మండలం గ్రామీణప్రాంతాలలో ఉన్న పేదలు, దివ్యాంగులు, మహిళా సంఘాలు, రైతులు లబ్ధి పొందుతున్న సేవా కార్యక్రమాలపై ప్రభావం పడే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ ను మంజూరు చేయాలని, ఏపీలో కూటమి ప్రభుత్వం కూడా ఈ విషయంలో చొరవ చూపాలని గోపాల్ కోరారు. గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం దృష్ట్యా ఆర్డీటీ వంటి స్వచ్ఛంద సంస్థలకు సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు.

# విద్యార్థులకు నులిపురుగుల నివారణపై అవగాహన

బెలుగుప్ప, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



విద్యార్థులకు ఆల్ బెండజోల్ మాత్రలు వేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు 1 నుంచి 18 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరు భోజనం అనంతరం ఆల్‌బెండజోల్ (400ఎంజి) మాత్రలు వేసుకోవాలని సూచించారు. 0-5 సంవత్సరాల వయసు గల చిన్నారులకు అర్థం మాత్ర, మిగతావారికి ఒక మాత్ర వేసుకోవాలని సూచించారు. మాత్రలు వేసుకోకుంటే రక్తహీనత, వాంతులు, జ్వరాలు సంక్రమిస్తాయని అందుకోసం మాత్రలను తప్పని సరిగా వాడాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలు, కెజిబివిలు, ప్రైవేట్ పాఠశాలలో సైతం విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలను వేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, మండల విద్యాధికారులు గోవిందరాజులు, హరికృష్ణ, ఎస్ఓ నాగరత్నభాయ్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సూపర్‌వైజర్ వెంకటరమణ, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, నర్సులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీడిపల్లి రిజర్వాయర్ చేపల వేలం పాట

బెలుగుప్ప, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో జీడిపల్లి రిజర్వాయర్ చేపల వేలం పాట నిర్వహిస్తామని మత్స్యశాఖ అధికారి పెద్దబాబునాయక్ పేర్కొన్నారు. వేలం పాటకు జీడిపల్లి, రామసాగ్రం, అంకంపల్లి గ్రామాలలో నివశించే వారు వేలంలో పాల్గొనవచ్చున్నారు. వేలం పాటకు ఆధార్‌కార్డు, వేలం వేసేందుకు ప్రతి ఒక్కరు రూ.5వేలు చెల్లించాలని వేలం వేసిన వెంటనే మొత్తం నగదును చెల్లించాలని తెలిపారు. ఫిబ్రవరి 19న ఉదయం 11గంటలకు జీడిపల్లి గ్రామంలో వేలం పాట నిర్వహించనున్నారు. పంచాయితీ కార్యదర్శి ద్వారా 18వ తేదిన జీడిపల్లి, అంకంపల్లి, బూదిగుమ్మరామసాగ్రం గ్రామాల్లో దండోరా వేయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

# 19న ర్యాలీకి తరలిరండి

శివాజీ సేవా ట్రస్ట్, వానర సేన




వివరాలు వెల్లడిస్తున్న నాయకులు

హిందూపురం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఈనెల 19న చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినం సందర్భంగా హిందూపురంలో నిర్వహించనున్న ర్యాలీకి హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని శివాజీ సేవా ట్రస్ట్, వానర సేన ప్రతినిధులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. మహారాష్ట్ర నుంచి శివాజీ విగ్రహం హిందూపురానికి బుధవారం రానుందని చెప్పారు. 19వ తేదీన సూగూరు ఆంజనేయస్వామి ఆలయ ఆవరణ నుంచి ర్యాలీ ప్రారంభమై శివాజీ విగ్రహం ప్రతిష్టాపన చేసే ప్రదేశం సదాశివ నగర్ క్రాస్ వరకు కొనసాగుతుందని చెప్పారు. పార్టీలకతీతంగా నాయకులు అన్ని కుల సంఘాల వారు హాజరుకావాలని వారు కోరారు. హిందూ ధర్మ రక్షణ కోసం జీవితం అంతా పోరాడిన మహా చక్రవర్తి శివాజీకి మనమంతా నివాళులర్పించాల్సిందని వారు గుర్తు చేశారు. విగ్రహ ప్రతిష్టాపన తేదీని తదుపరి వెల్లడించడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ ముఖ్యఅతిథిగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, బీసీ శాఖ మంత్రి సవితమ్మ, ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ మొదలగు ముఖ్యులందరినీ ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ప్రెస్ మీట్ కార్యక్రమంలో ప్రతినిధులు వెంకటా చలపతి, బిజెపి రమేష్ రెడ్డి, ప్రాణేష్, ప్రవీణ్, జనసేన నాయకులు చక్రవర్తి, శంకరప్ప, జయరాం, రవితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త




నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాజేష్

కళ్యాణదుర్గం పట్టణంలోని నార్త్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ గౌతమి సోమశేఖర్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెవిన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు మాట్లాడుతూ పిల్లలు వ్యక్తిగత



కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ హర్షలత

పరిశుభ్రత పాటించాలని భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకోవాలని సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి ఆగస్టు నెలలలో ఈ కార్యక్రమం జరుగుతుందని 1నుండి 19 సంవత్సరాల పిల్లలందరూ తప్పకుండా మాత్రలు వేసుకోవాలని తెలిపారు. కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ప్రిన్సిపల్ హర్షలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ నులిపురుగులు కడుపులో ఉంటే పిల్లలు నీరసంగా ఉంటారని రక్తహీనతతో బాధపడతారని, ఎదుగుదల లోపంకలిగి ఉంటారన్నారు. నులిపురుగుల నివారణ మాత్రల వల్ల రక్తహీనత తగ్గి పోషణ మెరుగుపడుతుందని, మెరుగైన మానసిక, శారీరక అభివృద్ధి, అభ్యాసం మరియు చురుకుదనం అలవాడతాయని తెలియజేశారు. ఈరోజు మాత్రలు వేసుకోకుండా మిగిలిపోయిన వారు ఈనెల 24 వ తేదీన వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్ , ఎంఈఓ విజయకుమారి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అమృత వర్షిణి, డాక్టర్ కార్తీక్, ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీధర్, రవిశంకర్ ,అధ్యాపకులు తిమ్మరాజు ,జయమ్మ , ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి బాయి , సూపర్వైజర్ కళావతి, సిడిపిఓ ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు రాయల వెంకటేశులు, శివన్న, హెల్త్ అసిస్టెంట్ లు గంగరాజు, జాన్సన్ ఏఎన్ఎం అనిత మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# లేపాక్షి వీరభద్రస్వామి ఆలయంలో చండీహోమం



మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్

లేపాక్షి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ నరసింహమూర్తి



ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

నేతృత్వంలో మంగళవారం వేదపండితులు చండీహోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం వీరభద్రస్వామి, దుర్గామాతలకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను సింహ వాహనంపై వుంచి గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం 11 గంటలకు ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు చండీ హోమాన్ని నిర్వహించి మహాపూర్ణాహుతి గావించారు. భక్తులు ఈ హోమంలో పాల్గొన్నారు. సాయంత్రం పారువేటోత్సవం జరిగింది. చండీ హోమంలో యాగకర్తలుగా పామిశెట్టి శేఖర్, ఎన్‌జి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ పూజా కార్యక్రమాల్లో సహాయ సహకారాలు అందించిన దేవాదాయశాఖ, ఆలయ పురోహితులు, పాత్రికేయులను ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, కర్ణాటకకు చెందిన భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటిచౌర్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నీటి డైవర్షన్ ఆపేందుకు స్పెషల్ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయాలి**

**ఉమ్మడిజిల్లాల కలెక్టర్లకు పోన్ ద్వారా మంత్రిసత్యకుమార్ ఆదేశాలు**

ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 17 ప్రభాతవార్త




మంత్రి సత్య కుమార్ యాదవ్ ( ఫైల్ ఫోటో)

నీటిచౌర్యాన్ని అడ్డుకోవాలని ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ ఆదేశించారు. అవసరమైతే పోలీసు బందోబస్తును ఏర్పాటుచేసి, ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లాల కలెక్టర్లతో మంత్రి సత్యకుమార్యాదవ్ మంగళవారం ఫోన్ ద్వారా మాట్లాడారు... నియోజకవర్గంలోని పీఏబీఆర్(పెన్నాఅహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయర్) రైట్ కెనాల్ ద్వారా చెరువులను నింపే విషయమై వారితో చర్చించారు. సోర్స్ వద్ద 600క్యూసెక్కులు విడుదల అవుతుండగా మన్నీల వద్దకు వచ్చే సరికి కేవలం 65 కుసెక్కులే వస్తుందని సంబందిత అధికారులు ఏమి చేస్తున్నారని. మండిపడ్డారు. ఇద్దరు కలెక్టర్లు దీనిపై సంయుక్త సమావేశం నిర్వహించుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా వారబంది నిర్వహించి కింద ఉన్న గ్రామాలకు న్యాయంచేయాలన్నారు. పైన వాటర్ డైవర్సన్ జరుగుతున్నందున స్పెషల్ పోలీసులను బందోబస్తు ఏర్పాటుచేసిన నీటిచౌర్యంఆపాలని జిల్లా ఎస్పీకి చెప్పామన్నారు.

# బైండోవర్ కేసులను అతిక్రమించిన వ్యక్తికి జైలు శిక్ష - డిఎస్‌పి మహేష్



మాట్లాడుతున్న డిఎస్పి మహేష్

లేపాక్షి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

లేపాక్షి మండల పరిధిలోని కంచిసముద్రం గ్రామానికి చెందిన అద్దాల నారాయణస్వామి బైండోవర్ కేసులను అతిక్రమించినందుకు జైలుకు పంపినట్లు డిఎస్పి మహేష్ తెలిపారు. మంగళవారం డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి మహేష్ మాట్లాడుతూ కంచిసముద్రం గ్రామానికి చెందిన అద్దాల నారాయణస్వామిని ఇప్పటికే పలుమార్లు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. అయినా అతని పద్ధతులు మార్చుకోక పదేపదే నేరాలకు పాల్పడుతున్నాడన్నారు. దీంతో లేపాక్షి ఎస్ఐ నరేంద్ర అద్దాల నారాయణస్వామిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఉత్తర్వుల మేరకు నిందితున్ని రిమాండ్‌కు పంపామన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని డిఎస్పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ జనార్ధన్, యుపిఎస్ సిఐ ఆంజనేయులు, వన్‌టౌన్ సిఐ రాజగోపాల్‌నాయుడు, ఎస్ఐ నరేంద్ర పాల్గొన్నారు.

# రమేష్ కుటుంబానికి రూ.2 లక్షల చెక్కు అందజేత

చిలమత్తూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



చెక్కు అందచేస్తున్న దృశ్యం

చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీ ముద్దపల్లి వద్ద ఉన్న వేద ఎన్‌టెక్ ఇండియా ప్రైవేటు కంపెనీలో కార్మికునిగా పనిచేస్తున్న రమేష్ విధుల నిమిత్తం వస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఏఐటియుసి సంఘాల ఆధ్వర్యంలో కంపెనీ ఎదుట రెండు రోజుల పాటు ఆందోళనలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో నాయకుల డిమాండ్లపై పెరిగిన ఒత్తిడితో యాజమాన్యం చర్చలకు ముందుకొచ్చింది. నాయకులతో జరిగిన చర్చల అనంతరం మృతుడి కుటుంబానికి 8 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు అంగీకరించింది. మంగళవారం తొలి విడతగా 2 లక్షల చెక్కును అందచేశారు. మిగిలిన 6 లక్షలను వచ్చే నెల 18వ తేదీన చెల్లిస్తామని లిఖితపూర్వక హామీ ఇచ్చినట్లు సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, సిఐటియు నాయకులు వెంకటేష్, రామచంద్ర, లక్ష్మినారాయణ, ఏఐటియుసి వినోద్‌కుమార్, గోవింద్‌రెడ్డి, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పూజారి రుద్ర (48)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించినట్లు ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి చెప్పారు. ఎస్ ఐ అందించిన వివరాల మేరకు డి.హిరెహాళ్ మండల కేంద్రం సమీపంలో కుంటు మారెమ్మ దేవాలయం వద్ద మంగళవారం సాయంకాలం జరిగిన రోడ్డు ప్రమాదంలో పూజారి రుద్ర(48) గాయపడ్డడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడిని కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో బళ్ళారి విమ్స్ తరలించగ బాధితుడు అప్పటికే మృతి చెందినట్లు అక్కడ వైద్యులు నిర్ధారించారని ఎస్.ఐ. చెప్పారు. మృతుడు మారెమ్మ గుడి వద్ద 150ఎ జాతీయ రహదారి దాటుతుండగా బెంగళూరు వైపు నుండి బళ్ళారి వైపు అతివేగంతో వెళ్తున్న కారు ఢీ కొనడంతో ప్రమాదం సంభవించిందని ఆయన తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగ గాయపడిన వ్యక్తిని కుటుంబ సభ్యులు చికిత్స కోసం బళ్లారి తరలిస్తుండగా మృతి చెందాడని మృతుడికి ముగ్గురు సంతానమని ఎస్.ఐ. చెప్పారు. ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతంలో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

# హెంజేరు సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న లక్ష్మీనారాయణ

గుడిబండ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ హేమావతి గ్రామంలో జరిగిన హెంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు ఆశీర్వాదాలు చేసి తీర్థప్రసాదాలు అందించారు.

లక్ష్మీనారాయణను ఆశీర్వాదిస్తున్న అర్చకులు

# హంద్రీనీవా పిల్ల కాలువలు, మెగా డ్రిప్ ఇరిగేషన్ పనులు తక్షణం చేపట్టాలి

## - విలేఖరుల సమావేశంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి

హంద్రీనీవా పిల్లకాలువల పనులు, అసంపూర్తిగా ఉన్న మెగా డ్రిప్ ఇరిగేషన్ పనులు వెంటనే చేపట్టి పూర్తి చేసి ప్రతిపాదిత ఆయకట్టుకు సాగు నీటిని అందించాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి. కేశవరెడ్డి కోరారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదశివన్ భవనంలో మంగళవారం ఆయన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు, రైతు సంఘంనాయకులు హోతూరు బసవరాజు తోకలిసి మాట్లాడారు. బి. కేశవరెడ్డి మాట్లాడుతూ 1995 సంవత్సరంలో హంద్రీనీవాకు శంకుస్థాపన జరుగగా 31 సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు హంద్రీనీవాకు సంబంధించిన పిల్ల కాలువల పనులు జరుగకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పిల్ల కాలువ పనులు పూర్తిచేసి ప్రతిపాదిత ఆయకట్టుకు సాగునీటిని అందించడంలో పాలకులు విఫలమవుతున్నారన్నారు. హంద్రీనీవా కాలువను వెడల్పుచేసి కాలువలో 3,850 క్యూసెక్కుల నీటిని పారిస్తున్నప్పటికీ కళ్ల ముందర పారుతున్న నీటిని పొలాలకు మళ్లించుకోవడానికి పిల్లకాలువలులేక రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. పిల్ల కాలువల పనులు పూర్తి చేస్తే ఉరవకొండ నియోజకవర్గంలో ప్రత్యక్షంగా లక్ష, పరోక్షంగా మరో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. 2014-19 మధ్య కాలంలో దాదాపు 950 కోట్ల రూపాయలతో ప్రారంభించిన సామూహిక బిందు సేద్యం పథకం ప్రభుత్వాల ప్రాధాన్యతలు మారి మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ఈ పనులు పూర్తి అయితే ఉరవకొండ, కూడేరు, బెలుగుప్ప మండలాల్లో దాదాపు 50వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే సామూహిక బిందు సేద్యం పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరారు. రైతులను చైతన్యవంతులను చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికిగాను సీపీఐ పార్టీ అనుబంధ రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉరవకొండ ప్రాంతంలో త్వరలో సదస్సులు చేపడుతున్నామని ఆయన వివరించారు.

# కళ్యాణదుర్గం మండలంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

కళ్యాణదుర్గం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



పంట పొలాలో పంటలను పరిశీలిస్తున్న జిల్లా ప్రాజెక్టు అధికారి లక్ష్మణ్ నాయక్ బృందం

కళ్యాణదుర్గం మండలం మల్లిపల్లి గ్రామాన్ని మంగళవారం చీఫ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మా నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు రైతుల పంటలను పరిశీలించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై విస్తృతంగా సలహాలు, సూచనలు అందించారు. ముందుగా చిన్న బసప్ప రైతు సాగు చేస్తున్న జామ పంటను పరిశీలించారు. జామచెట్ల వేరువ్యవస్థలో నెమటోడ్స్ నివారణ కోసం ఘనజీవామృతాన్ని పొడి రూపంలో తయారుచేసి, బంతి, సజ్జలు, అనుములు, అలసందలు కలిపి జామచెట్టుచుట్టూ మూడుఅడుగుల దూరంలో వేసుకోవాలని సూచించారు. ఇలా చేయడం వల్ల జామ చెట్లు బాగా పెరిగి, కొమ్మలు, ఆకులు విస్తృతంగా వచ్చి, కాయల సంఖ్య పెరిగి దిగుబడి అధికంగా లభిస్తుందని, కాయ పరిమాణం, నాణ్యత మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే జామ చెట్ల మధ్య మునగ పంట వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. తదుపరి చిన్న బసన్న రైతు సాగు చేస్తున్న ఆపిల్ బెర్ పంటను పరిశీలించి, నేల వైపుకు వంగిన కొమ్మలను కత్తిరించాలని సూచించారు. అనంతరం చెట్ల మధ్య ఘనజీవా మృతం పొడి చేసి, బంతి, సజ్జలు, అనుములు, అలసందలు కలిపి వేయాలని తెలిపారు. ఇలా చేయడం వల్ల నేల సారవంతమై, చెట్లకు కొత్త కొమ్మలు ఎక్కువగా వచ్చి, కాయల పరిమాణం, రంగు, రుచి మెరుగుపడి, దిగుబడి ఐదు రెట్లు పెరుగుతుందని వివరించారు. అనంతరం మంజమ్మ రైతు సాగు చేస్తున్న మిరప పంటను పరిశీలించి, మిరప వరుసల మధ్య ఘనజీవా మృతం పొడి చేసి, సజ్జలు తప్పని సరిగా వేయాలని, ఆపై వంగ పంటను కలపాలని సూచించారు. మిరప చిగుర్లను కత్తిరించడం ద్వారా పంట బాగా పెరిగి దిగుబడి అధికంగా వస్తుందని తెలిపారు. తదుపరి సత్యానారా యణ శెట్టి రైతు సాగు చేస్తున్న మామిడి పంటను పరిశీలించారు. మామిడి తోటలో ఘనజీవామృతాన్ని పొడి చేసి విత్తనాల మిశ్రమంతో వేయాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి ద్రవ జీవామృతం పిచికారీ చేయాలని సూచించారు. వంద లీటర్ల నీటిలో రెండు లీటర్ల కొబ్బరి నీళ్లను కలిపి పిచికారీ చేయడం వల్ల పూత, పింజ రాలకుండా నిలిచి, మూడుదశల్లో మంచి దిగుబడి లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నవీన్, రైతులు చిన్న బసప్ప, మంజమ్మ, సత్యానారాయణ శెట్టి, భాగ్యమ్మ, ప్రకృతి వ్యవసాయ క్యాడర్లు, శివశంకర్, వన్నూరమ్మ, సత్య నాయక్, ఓబులేసు, నారాయణప్ప, రామాంజనేయులు, అంజినమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మా నాయక్ రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలపై విలువైన సలహాలు, సూచనలు అందించారు.

# ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు నులిపురుగు మాత్రలు వేయించుకోవాలి: డాక్టర్ హరిత



విద్యార్థులకు నులి పురుగు మాత్రలు వేస్తున్న డాక్టర్ హరిత

తాడిమర్రి ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)

మండలంలో గల అన్నీ గ్రామల లో స్కూల్, అంగన్వాడీ కేంద్రాల్లో 1 నుండి 18 సంవత్సరాల వయసు గల ప్రతి ఒక్కరికి నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని డాక్టర్ హరిత విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు జరిగిన కార్యక్రమం లో మండల వ్యాప్తంగా 3993 మంది విద్యార్థులు విద్యార్థులు ఉండగా 2308 మందికి నులిపురుగు మాత్రలు వేయడం జరిగిందని డాక్టర్ హరిత చెప్పారు.అలాగే వారికి వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత చేతులు శుభ్రపరచడం మేలుకవలు, గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎం. లక్ష్మీ దేవి, ఎం పి హెచ్ ఎస్ రామ్ కుమార్, ఎం పి హెచ్ ఎ లు జానకి రామ్, హర్ష వర్ధన్, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోండి

బుక్కపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

బుక్కపట్నం శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్కిల్ హబ్ నందు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆకళాశాల ప్రిన్సిపల్ ఆర్ఎన్‌రవికుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణలు ఓప్రకటనలో కోరారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడ్‌యాప్ సంయుక్తంగా కస్టోమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ వాయిస్ నాన్ వావాయిస్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి ఉన్న యువతి యువకులు తమ ఆధార్ లింక్ కలిగినా మొబైల్ నెంబర్ కలిగి ఉండాలనీ, కోర్సు వ్యవధి 3 నెలలు ఉంటుందన్నారు. ఆసక్తి కలవారు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ను 7981541994సంప్రదించాలని కోరారు.

